THE ANDHRA PATRIKA MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్య చరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్‌పోస్టేజి రూ 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1

ఆంధ్రపత్రిక

శ్రీ మద్భగవద్గీత
గ్రంథకర్త శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
అరవ ముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd No M, 1118 సంపుటం 38 సంచిక 81 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO శుక్రవారం 22-6-1951 వెల 1 అణా.

"ఆంగ్లో-ఇరానియన్ కంపెనీనూ నెయంత్రాలయాలనుతక్షణంఆక్రమించుకోండి"

అమెరికాలో కమ్యూనిస్టు పార్టీ నాయకుల అరెస్టు

సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా గూఢచారిశాఖాధికారుల చర్య

వాషింగ్టన్, జూన్ 20 అమెరికా ప్రభుత్వ గూఢచారి శాఖాధికారులు ఈరోజున అమెరికన్ కమ్యూనిస్టు పార్టీకి చెందిన 17 మందినాయకులను అరెస్టుచేశారు వారిపైనా, ఇంతవరకు నిర్బంధంలో ఉండబడని మరి నలుగురిపైనా "హింసాత్మకమైన విధానాన్నినురించి అమెరికా ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ప్రయత్నించిన నేరం" ఆరోపించడమైనది

ఆ 17 మంది తమ గృహాలకు బయట ఉన్న సమయాలలో వారిని అరెస్టు చేయడం జరిగినది వారిలో ఒకరిని పిట్స్‌బర్గులోను, తతిమ్మావారిని న్యూయార్కులోను అరెస్టు చేశారు తతిమ్మా నలుగురిని పట్టుకోవడానికి గూఢచారి శాఖాధికారులు ఇంకా అన్వేషణ సాగిస్తున్నారు

"ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ప్రయత్నించిన నేరంపై కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకులకు విధించబడిన శిక్షను రెండు వారాలక్రిందట సుప్రీంకోర్టు గ్రహపరిచినది అనిర్ణయం ఆధారంగా గూఢచారిశాఖాధికారులు ఈచర్య జరిపారు

విద్రోహ చర్యలు పరిరోధించడానికిగాను, గ్రాండ్ జ్యూరీ సభ్యులను ఎన్నుకొనడం జరిగిన తరువాతి ఒక నెలరోజులకు ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారులు కమ్యూనిస్టుపార్టీ నాయకులను అరెస్టుచేశారు

ఇండో-పాకిస్తాన్ ప్రయాణ నిబంధనల సడలింపు

న్యూఢిల్లీ, జూన్ 20 ఇండియా, పాకిస్తాన్‌లమధ్య ప్రయాణ నిబంధనలు సడలించే విషయమై మూడురోజులుగా ఇక్కడ జరుగుతున్న సంభాషణలు నేడు సమాప్తమైనవి ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధి వర్గాలవారు ఈ రోజున సమావేశమై, చర్చనీయాంశాలన్నిటిపై తమ నిర్ణయాలు పొందుపరుస్తూ ఒక నివేదిక తయారుచేశారని కేంద్ర కాంతిక పునరావాసశాఖ ప్రకటించినది దాదాపు అన్ని అంశాలపైనా ఈ ఉభయదేశాల ప్రతినిధి వర్గాలకు అంగీకారం కుదిరినట్లు తెలుస్తున్నది

ఈ ఒడంబడికను ఉభయదేశాల ప్రభుత్వాలు అంతిమంగాఆమోదించవలసిఉన్నది జూలై 15 వ తేదీకి ఇండో-పాకిస్తాన్ ప్రభుత్వాలు ఆయా విషయాలపై అంతిమంగా ఒక నిర్ణయానికి రావచ్చును అనంతరం ఆ నిర్ణయాలను కరాచి, ఢిల్లీలలో ఒకేసమయంలో ప్రకటించడం జరుగుతుంది

వాణిజ్య సమాలోచనలు

జులై 12 న ఢిల్లీలో సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 20 ఇండో-పాకిస్తాన్ వర్తక సమాధానాన్ని పరిశీలించేనిమిత్తం జూలై 12, 13 బుధ ఢిల్లీలో ఒక సమావేశం జరుగుతుంది.

ఈ ఇరుదేశాల ప్రభుత్వ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటారు ఇంతవరకు ఈ ఒప్పందం బాగానే పనిచేస్తున్నది

జనరల్ ఎన్నికల ఏర్పాట్లు

—(o)—

జూన్ 30 న రాజకీయ పార్టీల సమావేశం

మదరాసు జూన్ 21, బాలెట్ పెట్టెలమీద వేయు సంకేతములు ఎన్నికకు సంబంధించిన ఇతర ఏర్పాట్లు గురించి చర్చించేందుకు రాజకీయ పార్టీల సమావేశం సెక్రటేరియట్‌లో జూన్ 30 వ తేదీన జరుగుతుందని ఎన్నికల అధికారి శ్రీ యస్ వై కృష్ణస్వామి ఐ సి యస్ నేడు విలేఖరులతో చెప్పారు

చైనా వైమానికుల శిక్షణకు సోవియెట్ ప్రణాళిక

లండన్, జూన్ 20 పెకింగులోని సోవియెట్ సైన్యాధికారవర్గం చైనా వైమానికుల శిక్షణకు ఒక బ్రహ్మాండమైన పథకం తయారు చేస్తున్నట్లు హాంకాంగు నుండివచ్చిన ఒక వార్తవల్ల తెలుస్తున్నది ప్రస్తుతం సోవియెట్ విమానబలం ఖబరోవస్క్ వద్దనున్న పోవియట్ విమానసైన్య కేంద్రంలో ప్రతినెలకు మాసాలలో 1000 మంది చైనా వైమానికులకు శిక్షణ కల్పిస్తున్నది

తమ ఉద్యోగులకు పర్షియా ప్రభుత్వ ఉత్తరువు

బ్రిటిష్‌పౌరుల రక్షణకు తగిన చర్యలు తీసుకోగలమని మారిసన్ హెచ్చరిక

టెహరాన్, జూన్ 20 "అర్ధశతాబ్దంనుంచీ పర్షియాలో పీఠం పెట్టుకునిఉన్న విదేశీయ సామ్రాజ్యవాదం నేటితో సమాప్తమయినది" అని పర్షియా ప్రధాని డా॥ మొసాదిక్ నేటి రాత్రి తన జబ్బుమంచం మీదనుంచే రేడియోద్వారా పర్షియా ప్రజలకు సందేశం ఇస్తూ ప్రకటించారు

ఆంగ్లో-ఇరానియన్ కంపెనీని వశపరచుకొని ఆధ్వర్యం వహించవలసినదని తన ఉద్యోగులకు నేడు పర్షియాప్రభుత్వం ఆదేశించినది కంపెనీ ఉద్యోగుల ఉత్తరువులు ఇకనుంచీ చెల్లవనీ, కర్మాగారానికి వచ్చేఆదాయాలన్నిటినీ పర్షియా నేషనల్ బ్యాంకులోనే చెల్లించవలెననీ ప్రధాని మొసాదిక్ నేడు వివిధ ఫలహారార్లతోనూ, సైనిక, పోలీసుశాఖాధిపతులతోనూ సంప్రదించినమీదట ఉత్తరువు చేశారు

బ్రిటిష్ విదేశాంగ మంత్రి మారిజన్ నేడు కామన్సులో మాట్లాడుతూ బ్రిటిష్ పౌరుల ప్రాణాలను రక్షించటానికి సకల చర్యలను తీసుకోగలమని హెచ్చరించారు నూనె తగాదామీద తాము లోగడ చేసిన ఫిర్యాదు మీద నిర్ణయం వచ్చేవరకూ పర్షియా ప్రభుత్వం ఎటువంటి ధర్మాలనూ తీసుకొనకుండా 'ఇంజంక్షన్' ఉత్తరువును జారీ చేయవలసినదిగా తాము అంతర్జాతీయ న్యాయస్థానాన్ని కోరబోతున్నట్లు ఆయన చెల్లడించారు

మధ్య ప్రాచ్యంలో ఉన్న యావత్తు బ్రిటిష్ సాయుధబలాలు పర్షియాలోని బ్రిటిష్ పౌరుల రక్షణ విషయమై మారిజన్ ఇచ్చిన హామీని అమలుజరపటానికి సిద్ధంగా ఉన్నవి సంప్రదింపులు భగ్నమయినందువల్ల క్లిష్ట పరిస్థితి ఏర్పడినదని అమెరికా విదేశాంగ మంత్రి ఎచిసన్ ఒక ప్రకటనలో తెలు

(2 వ పేజీ చూడుడు)

వచ్చే మంగళవారం కాశ్మీర్ మధ్యవర్తి భారత దేశానికి ప్రయాణం

లేక్‌సక్సెస్‌లోని భారత, పాకిస్తాన్ ప్రతినిధులతో ఫ్రాంక్‌గ్రాహం సంప్రతింపులు జరిపే సూచన

ఐక్యరాజ్యసమితి, జూన్ 20 కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ఐక్యరాజ్య సమితి నియమించిన ప్రతినిధి డా॥ ఫ్రాంక్ గ్రహాం పై మంగళవారంనాడు భారతదేశానికి బయలుదేరుతాడని తెలియవచ్చింది

డా॥ గ్రహాంగారు ఇక్కడ ఈ అయిదు రోజులబట్టీ కాశ్మీర్ సమస్యకు సంబంధించిన పత్రాలను పరిశీలిస్తున్నారు 1948 ఆగస్టులోను, 1949 జనవరిలోను, కాశ్మీర్ కమీషన్ చేసిన తీర్మానాలను అనుసరించి సంస్థానంనుంచి సైన్యాలను తొలగించటం ఆదేశ డా॥ గ్రహాం అప్పగించబడిన విధులలో ముఖ్యమైనది ప్రస్తుతంచేసిన ఏర్పాట్లనుబట్టి డా॥ గ్రహాం తమవెంట నలుగురు ఉద్యోగులను తీసుకువెళ్తారు ఒక మిలిటరీ సలహాదారుకూడా నియమించబడ వచ్చునని తెలుస్తున్నది డా॥ గ్రహాం వెంట వెళ్ళే ఉద్యోగుల పేర్లుఇవి పెట్రన్. కె ఫ్రీడ్లు (ఐక్యరాజ్యసమితి కార్యాలయంలో రాజకీయశాఖలో పనిచేస్తున్న ఉద్యోగి, నెదర్లాండు)జాతీయుడు), జేవిన్ బ్లాకన్‌స్టాఫ్(అమెరికా), ఫీలిక్ జెస్టెర్నా ((ఫ్రాన్స్),న్యూసుయెల్ మారిసీ (స్పెయిన్) న్యూసుయెల్ మారిస్ డా॥ గ్రహాంకింద న్యాయశాస్త్ర సలహాదారుగా పనిచేస్తాడు

అమెరికా భూసైన్యశాఖకు చెందిన జనరల్ జాకబ్ డెవర్స్‌ను సైనిక సలహాదారుగా నియమించటానికి రాయబారాలు జరుగుతున్నాయి బ్రిగేడీర్ సహాయోద్యోగిఅండ్రూ కార్నియర్ జనరల్ అసెంబ్లీఉద్యోగి డ్రాగోస్లావ్ ప్రోటిక్ దూరప్రాచ్య పర్యటన నుగించుకొని అమెరికాకు తిరుగుతిరిగివస్తారు వీరు తమ పర్యటన క్రమంలో ఇండియా పాకిస్తాన్‌లకూడ వెళ్ళి కాశ్మీర్ సమస్య విషయమై ఆయా దేశాల ప్రభుత్వాధికారులతో సంప్రతింపులు జరుపుతారు వీరిద్దర్నీ ఇక్కడికి తిరిగి రాగానే, డా॥ గ్రహాం కలుసుకొని, ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వాధికారులతో వారు జరిపిన సంభాషణలైనాన్ని తెలుసుకుంటారు కాశ్మీర్ ప్రయాణానికి తాను సన్నాహాలు చేసుకుంటున్నానని, కొలదిరోజుల్లోనే ఆ విషయమై తాను ప్రకటన చేయగలనని, డా॥ గ్రహాంగారు శ్రీతం రాత్రి ప్రకటించారు

ఇండియా వుపఖండానికి బయలుదేరివెళ్ళేముందు ఐక్యరాజ్య సమితిలోని భారత పాకిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధివర్గాల నాయకులను కూడా డా॥ గ్రహాంగారు కలుసుకుంటారని తెలుస్తున్నది వాషింగ్టన్‌లోని భారతీయ రాయబారిని పాకిస్తాన్ రాయబారినీ, డా॥ గ్రహాంగారు ఇదివరకే సందర్శించారు

సోవియట్ పత్రిక-ఆరోపణ

మాస్కో, జూన్ 20 కాశ్మీర్‌ను మిలిటరీ స్థావరంగా వుపయోగించు కోవాలని అమెరికా ఉద్దేశ్యమై వున్నట్లు రష్యన్ నౌకాశాఖ పత్రిక రెడ్‌స్టీట్ ఈవేళ ఆరోపణ చేసింది

అమెరికానుంచి వ్యాపారస్థులు, శాసన సభ్యులు సంచార రాయబారి ఫీలిప్ జెస్సప్ మొదలైన అనేకమంది పాకిస్తాన్‌కు ఈ మధ్య తరుచుగా రాకపోకలు చేస్తున్నారనీ, కాశ్మీరులో రష్యాను ఆనుకొనివున్న ఉత్తర పరిహద్దు ప్రాంతంమీద అమెరికన్ సామ్రాజ్యవాదులకన్ను పడ్డదనీ ఆ పత్రిక వ్రాసింది.

ఎన్నికల సన్నాహాలు

శ్రీనగర్, జూన్ 19 కాశ్మీరులోనియోజకవర్గముల విభజనకు కాశ్మీర్ ప్రభుత్వంవారు పదిరోజులలో ఉపసంఘాలనుయేర్పరుస్తారు. రాజ్యాంగ పరిషత్తు ఎన్నికల నిబంధనలను గూడ పదిరోజులలో కాశ్మీరు ప్రభుత్వంవారు జారీచేస్తారు అక్టోబరు ఆఖరు వారంనాటికి రాజ్యాంగ పరిషత్తు ఎన్నికల సన్నాహాలన్నీ పూర్తి అవుతవి

విదేశాంగమంత్రుల సమావేశం

అట్లాంటిక్ ఒడంబడికను చర్చించాలి

పశ్చిమరాజ్యాలకు రష్యా సమాధానం

పారిస్, జూన్ 20 అగ్రరాజ్య తమ పక్షయ విదేశాంగ మంత్రుల సమావేశంలో ఉత్తర అట్లాంటిక్ ఒడంబడిక గురించికూడా చర్చజరపాలని రష్యా ఈవేళ పాశ్చాత్య రాజ్యాలకు పంపిన సమాధానంలో పునరుద్ఘాటించింది

విదేశాంగ మంత్రుల ప్రతినిధుల సమావేశాన్ని ఇంతటితో విరమించి, ఇతః పూర్వం అంగీకారం కుదిరిన అంశాలే చర్చనీయాంశ ప్రణాళికగా విదేశాంగ మంత్రులు సమావేశం కావాలంటూ పాశ్చాత్య రాజ్యాలు అయిదురోజుల క్రితం చేసిన ఒక శాంతి ప్రతిపాదన చేసినపంగతి పాఠకులు ఎరిగిందే ఆ ప్రతిపాదనకు తన ప్రభుత్వం ప్రత్యుత్తరాన్ని ఆండ్రీ గ్రోమికో, నేటి విదేశాంగ మంత్రుల ప్రతినిధుల సమావేశంలో అందజేశాడు.

రష్యా ప్రత్యుత్తరం సారాంశం ఇది — విదేశాలలో అమెరికా స్థావరాలవిషయమూ, అట్లాంటిక్ ఒడంబడికవిషయమూ చర్చించాలని రష్యా అడుగుతున్నదంటే కేవలం అసామాన్యీ కోసంగాని, ఊసుపోకగాని కాదు అంతర్జాతీయ సైన్యమూలకు ఇవి రెండుమూల పోతువులుఅవటంవల్ల నేవాటిని చర్చించవలసిందని ఇంతగా అడగవలసివస్తోంది విదేశాంగ మంత్రుల సమావేశంలో ఈ విషయాలను చర్చించటానికి పాశ్చాత్య రాజ్యాలు ఇంత భయపడటం ఎందుకో మాకు అర్థం కావటంలేదు చైనా, పోలెండు, చెకోస్లావాకియా, హంగరీ, రుమేనియా, బల్గేరియా, ఫిన్లాండ్ మొదలైన రాజ్యాలతో రష్యాప్రభుత్వం

(2-వ పేజీ చూడుడు)

మాసానికి 4 లక్షల టన్నుల ధాన్యం అమెరికానుండి వచ్చే అవకాశం

విదేశాంగశాఖ కార్యదర్శి ఎచిసన్ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 20 భారతదేశానికి అమెరికన్ ఆహారధాన్యాల రవాణా నెలకు 2½ లక్షల టన్నులనుండి 4 లక్షల టన్నులకు పెరుగుతుందని అమెరికన్ వైదేశికశాఖ కార్యదర్శి ఎచిసన్ పత్రికా ప్రతినిధుల సభలో ప్రసంగిస్తూ చెప్పారు

ఇంకా ఆయన ఇలా అన్నారు, "భారతదేశానికి ఆహారసహాయం చేసే బిల్లుపై ప్రెసిడెంటు ట్రూమెన్ సంతకం జరిగి యింకా జాల్గురోజులైనా కాలేదు అప్పుడే నిన్న ఫిలడెల్ఫియా రేవులో భారతదేశానికి వెళ్ళే ఒక నౌకపై ఆహారధాన్యాలు ఎక్కించారు అమెరికాసహాయం లభిస్తుందనే వార్త భారతదేశానికి రాగానే అక్కడ ఆహార రేషను పెంచబడిందని తెలిసింది రేషన్ పెంచ వీలైనందుకు మాకు సంతోషం కలుగుతున్నది భారతదేశంలో క్షామోపద్రవం లేకుండా చేయడానికీ, ప్రజల కష్టాలు తొలగించడానికీ అమెరికన్ ప్రభుత్వము, అమెరికాయందలి ఇతర అధికారసంస్థలు ప్రముఖపాత్ర వహిస్తున్నందుకు అపరిమితమైన సంతోషం కలుగుతున్నది"

బొంబాయికి అమెరికన్ ఆహారనౌక రాక

బొంబాయి, జూన్ 20 'సీగలాంట్' అనే నౌక 9,900 టన్నుల అమెరికన్ గోధుమలతో నిన్న బొంబాయిరేవు చేరింది ఈ ధాన్యాన్ని భారతప్రభుత్వ కొనుగోలు సంఘంవారు అమెరికాలో కొన్నారు

మధ్యప్రదేశ్‌లో రేషను పెంపకం

నాగపూరు, జూన్ 20 జూలై 1 నుండి మధ్యప్రదేశ్‌లో రేషను 9 ఔన్సులనుండి 12 ఔన్సులకు పెంచుతారని అధికారరీత్యా తెలుస్తున్నది.

మైసూరులో రేషన్ పెంపకం

బెంగుళూరు, జూన్ 20 జూలై 1 తేదీ నుండి మైసూరు సంస్థానంలో ఆహారధాన్యాల రేషను 9 ఔన్సులనుండి 12 ఔన్సులవరకు పెంచుతారని మైసూరు ఆహారశాఖ మంత్రి శ్రీ మూరియప్పగారు నేడిచ్చిన ప్రకటించారు.

ప్రజాప్రాతినిధ్యంబిల్లుఅధ్యక్షునిసంతకం కాగానేఎన్నికలసన్నాహాలుప్రారంభం

దాదాపు 18 కోట్లమంది వోటర్లు పాల్గొనే అవకాశం

న్యూఢిల్లీ, జూన్ 20। ప్రజాప్రాతినిధ్యపు చట్టాన్ని అధ్యక్షుడు ఈ మాసాంతంలో ఆమోదించిన మరుక్షణంనుంచీ ఎన్నికలకు అంతిమ సన్నాహాలు ప్రారంభం అవుతాయి. భారతదేశంలో జరగబోయేటంత పెద్దఎత్తున ఎన్నికలు ప్రపంచంలో ఇదివర కెక్కడా జరిగివుండలేదు రాబోయే శీతకాలంలో అంటే నవంబరు, డిసెంబరులలో ఎన్నికలు జరుగుతాయి ఈ ఎన్నికలలో దాదాపు 17 కోట్ల 50 లక్షల వోటర్లు పాల్గొనవలసివుంది

ఎన్నికల సన్నాహాలు సంతృప్తికరంగా సాగుతున్నాయనీ, అనుకొని అవాంతరాలు కలగవలసి, భూకంపాలులాంటివి వచ్చిపడితే తప్ప ఎన్నికలు నిర్ణీత వ్యవధిలోగా పూర్తి అవుతాయనీ ఎన్నికల చీఫ్ కమీషనరు సుకుమార్ సేన్‌గారు ఈవేళ ప్రకటించారు ప్రతినియోజకవర్గానికే సవివరంగా ఎన్నికల కార్యక్రమం తయారుచేసి ఎన్నికల చీఫ్ కమీషనర్‌కు పంపవలసినంత త్వరగా ఆ కార్యక్రమాలను అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఉత్తర్వు చేయటం అయింది ప్రతి రాష్ట్రంలోను జూలై 31 వ తేదీలోగా వోటర్ల పట్టీలుఅంతకు ముందుగానే ప్రతులు అచ్చయిపోతాయి. వివిధ రాష్ట్రాలు కలిసి మొత్తం 19 లక్షల ఉక్కుబాలెటు పెట్టెలకు ఆర్డర్లు ఇచ్చాయి బాసిక్ సెక్యూరిటీ ప్రెస్‌లో బాలెట్ కాగితాలు అప్పుడే చకచకా అచ్చయి పోతున్నాయి

ఆయా పార్టీల చిహ్నాలతో నిర్ణయించడానికి ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం జరపాలని నిశ్చయించబడింది అనేక నియోజకవర్గాలలో షెడ్యూల్డ్ తరగతులకు కూడా సీట్లు రిజర్వు చేయబడి వుండడంచేత ప్రతి పార్టీ రెండేసి చిహ్నాలను ఎంచుకోవలసి వుంటుంది.

సోషలిస్టుపార్టీ తాను నాగలిచిహ్నంగా పెట్టుకుంటానని అడిగింది

ఉత్తరప్రదేశ్ ప్రజాపార్టీవారు ధాన్యపు కంకి, పంజాబుపెప్సూ జమీందారీ పార్టీవారు సోషలిస్టులకు ప్రతిగా తమకే నాగలి కావాలనీ, అడుగుతున్నారు

భారత జాతీయకాంగ్రెసు కృషిభాగ్యీ హిందూమహాసభ మందుతున్న కట్టెను పంచేయగా కాగాయి రాష్ట్ర ఎన్నికలలో మాత్రమే పాల్గొనే పార్టీలను రాష్ట్రప్రభుత్వాలు విడిగా సమావేశపరచి వారికి ప్రత్యేకం చిహ్నాలు నిర్ణయిస్తాయి.

ఢిల్లీలో అఖిలపార్టీ సమావేశం జూలైలో జరుగుతుంది.

100 వరోజు
విజయవారి
పాతాళభైరవి
ఈ క్రింది కేంద్రములలో
శ్రీ దుర్గాకళామందిరం... విజయవాడ ...
శేష్‌మహల్...నెల్లూరు * రత్నా... తెనాలి * మినర్వా. బందరు
శ్రీనివాస సినిమా...గుడివాడ * పాండురంగా.. ఏలూరు
అశోకమహల్...రాజమండ్రి * క్రౌన్..కాకినాడ
శ్రీకృష్ణా సినిమా...విజయనగరం * ప్రభాత్..బళ్ళారి
నిర్మాతలు...నాగిరెడ్డి - చక్రపాణి
డైరెక్టర్... K.V. రెడ్డి, B.Sc. (HONS)

గంటల పంచాంగం

ఖర సం॥ జ్యేష్ఠ బ॥ తృతీయ
1951 సం॥ జూన్ 22 శుక్రవారం
శు॥ తృతీయ ఉ 7.1 చవితి తె 4-12 శ్ర రా 12-32 వర్జ్యం ఉ 6-18 ల 7-46 కు.
బ॥ పంచమి జూన్ 28 శనివారం
శ॥ పంచమి రా 2-1 ధని రా 11-3 వర్జ్యం ఉ 5-48 ల కు

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొరవరించిన సంపదకు
యప్రియమగు తన మనంబున కగుచు ఈ
వారుంతకు నవిపేయుటకునికి పరాయణము
పరమధర్మపథమును తెల్లన్ (మహాభారతము)

ఖర సం॥ జ్యేష్ఠ బ॥ తృతీయ
శుక్రవారం

బ్రిటన్-పర్షియా సంబంధములు

ఆంగ్లో-ఇరానియన్ నూనె కంపెనీ వ్యవహారము శ్రుతిమించినది. పర్షియా కోర్కెలను బ్రిటిష్ ప్రభుత్వము మన్నింపనిరాకరించెను. బ్రిటిష్ ప్రతిపాదనలు పర్షియా ప్రభుత్వమునకు అంగీకారము గాకుండెను. మూడు మాసముల వాదప్రతివాదముల ఫలితముగ క్రిందటివారము పర్షియా రాజధానిలో ప్రారంభమైన రాజీ సంప్రతింపులు విఫలమైనవి.

నూనె పరిశ్రమను స్వాధీనము చేసుకొనుటకు పర్షియా ప్రభుత్వము ఆయత్తమగుచున్నది. ఆంగ్లో-ఇరానియన్ నూనె కంపెనీ ఆస్తిని స్వాధీనము చేసుకొనుటకు పర్షియా ప్రభుత్వము జరుపు చర్యలను బ్రిటిష్ ప్రభుత్వము ప్రతిఘటించి తీరును. పరిస్థితులు ఇంతవరకు వచ్చిన తరువాత పర్షియా ప్రభుత్వము వెనక్కు తగ్గునని ఆశించుటకు తగిన ఆధారములు లేవు. అబదాన్‌లోని నూనె యంత్రాగారములను స్వాధీనము చేసుకొనక ముందే డాక్టర్ ముసాదిక్ మంత్రివర్గము అధికారమునందుండగలదు. పరిస్థితులు విషమించి ముసాదిక్ మంత్రివర్గము పదభ్రష్టమగుటకు జరిగిన పర్షియా భవిష్యత్తు ఎట్లుండునో చెప్పుట సాధ్యముగాదు. అంతర్యుద్ధము అనివార్యమగును. తత్ఫలితముగ కమ్యూనిస్టులు అధికారమునకు రావచ్చును లేదా ఫదాయన్ ఇస్లాం పక్షమైనను అధికారమునకు రావచ్చును.

హైద్రాబాదు సంస్థానమునందు పోలీసు చర్యకు పూర్వము కమ్యూనిస్టులు, రజాకర్‌లు కలిసి భారత ప్రభుత్వమును ప్రతిఘటించినట్లె ప్రస్తుతము పర్షియాలో ట్యూడీ, ఫదాయన్ - ఇస్లాం పక్షములు ప్రస్తుత ప్రభుత్వమును కూలద్రోయుటకు సమష్టి కృషిచేయుచుండిరి. వీరి కృషి ఫలించిన మధ్య ప్రాచ్యమునందు బ్రిటిష్, అమెరికన్ ప్రాజాపత్యము అంతరించును. ఈ ప్రమాదమును నివారించుటకై బ్రిటన్, అమెరికాలు ముసాదిక్ మంత్రివర్గ సూచనలను చాలాభాగము అంగీకరించెను. కాని పర్షియా ప్రధాన మంత్రికూడ సర్వస్వతంత్రుడు కానందున, బ్రిటిష్ ప్రతిపాదనలపై రాజీ సంప్రతింపులకు అవకాశమున్నను హఠాత్తుగ మెహరాన్ సమాలోచనలను విరమింప జేసెను.

జనరల్ రజ్మారా ఆంగ్లో-ఇరానియన్ కంపెనీ వ్యవహారమును పరిష్కరించుటలో తొందరపాటు కూడదని అభిప్రాయ పడినందుననె మతోన్మాదుల దౌర్జన్యమునకు గురియయ్యెను. తన విధానమె దేశమునకు క్షేమమని ప్రజల విశ్వసింపచేయ గల స్థితియందున్న ప్రధాన మంత్రి ముస్సాదిక్, జనరల్ రజ్మారావలె హత్యగావింప బడుటకు సిద్ధపడునా?

బ్రిటన్ సైన్యములను ప్రయోగించక పోవచ్చును. కాని నూనె యంత్రాగారములను బ్రిటిష్ అధికారులు పర్షియా ప్రభుత్వపరము చేయజాలదు. పర్షియా ముందుగ దౌర్జన్య చర్యలకు దిగిన బ్రిటన్ అట్టి చర్యలను ప్రతిఘటించి తీరును. యుద్ధము అనివార్యమగును.

ఈ లోపున పర్షియా ఆర్థిక వ్యవస్థ పూర్తిగ శిథిలమైపోవును. నూనె పరిశ్రమ నిర్వహణయందు బ్రిటన్ అమెరికాల సహకారము లభించదు. రష్యా సహకారము లభించినను, అట్టి సహకారము వలన పర్షియాకు ప్రయోజనములకంటె ప్రమాదములె ఎక్కువ. పర్షియా స్వీయలక్ష్యసాధనకు రష్యా-పశ్చిమ రాజ్యముల స్పర్ధలను ఉపయోగించుకొన ప్రయత్నించినంత కాలము ఈ సమస్య పరిష్కారముగాదు. పర్షియా ఆదినుండి బ్రిటన్, రష్యాల శత్రుత్వమును స్వలాభము కొరకు ఉపయోగించుకొన ప్రయత్నించుచునే యుండెను. ఇప్పుడు అట్టి ప్రయత్నములు ఫలించు అవకాశములు అంతగ లేవు.

మెహరాన్‌లో మూడు రోజులు సంప్రతింపులు జరిపిన ప్రతినిధివర్గము తిరిగి వెళ్లుటకు పూర్వము పర్షియా ప్రభుత్వము నూనెయంత్రాగారములను స్వాధీనపర్చుకొను ప్రయత్నమును విరమించి, తిరిగి రాయబారములను ప్రారంభించిననె యావత్ప్రపంచమును యుద్ధ ప్రమాదమునకు గురిచేయు పరిస్థితుల నివారింప వీలగును.

కాంగ్రెసు ప్రత్యేక సమావేశము

పాట్నాలో పండిత నెహ్రూ ఉపన్యాసం

పాట్నా, జూన్ 20 పాట్నాలో పదాకర్ ఆశ్రమంలో సుమారు 800 మంది కాంగ్రెసు ప్రచారకులు సమావేశమైన సభలో నేడు ఉపన్యసిస్తూ యిలా అన్నారు -

కాంగ్రెసు సిద్ధాంతముక్క ఆదర్శములను, లక్ష్యములను అనుసరించి ఆచరించుటకు కాంగ్రెస్ ప్రచారకులు శ్రద్ధవహించినచో తప్ప కాంగ్రెసుసిద్ధాంతం క్షీణించకుండా దానిని కాపాడడం అసంభవం. కాంగ్రెసువాదులు అధికారపదవులకోసం, దివ్యలాభం కోసం ప్రాకులాడుతూ ఉండేయెడల, కాంగ్రెసు చిరకాలం జీవింపజాలదు. కాంగ్రెసు నాయకులలో కొందరికి అభిప్రాయభేదాలు కలిగి కాంగ్రెసునుండి చీలిపోయి మరొకక్రొత్త పార్టీని ఏర్పాటుచేశారు. వారికికలిగిన అభిప్రాయ భేదములను వారు ఉత్తరప్రత్యుత్తరముల ద్వారా చర్చించి యుండిరి గాని, ముఖాముఖిగా చర్చించలేదు. పబ్లికువ్యవహారాలను పబ్లికుగా చర్చించాలి తెరచాటు రాజ్యాంగాలు నాకునచ్చవు. స్వరాజ్యపార్టీ యేర్పడినదినాలలో పబ్లికుగా అభిప్రాయభేదాలను చర్చించుకున్నాము. అవసరమైతే ప్రత్యేకంగా ఒక కాంగ్రెసు సమావేశం జరిపి, కాంగ్రెసువాదులలో ఏర్పడిన అభిప్రాయభేదాలను పరస్పరం చర్చించుకొని ఒక నిర్ణయానికి రావడం మంచిది. కాంగ్రెసుకు సంబంధించిన వివిధ సమస్యలను చర్చించుటకై కాంగ్రెసు ప్రత్యేక సమావేశమును జరుపవలెనని నా కోరిక. చాటు మాటుగా చర్చించడం నాకు యిష్టంలేదు. గనుకనే బెంగుళూరులో అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశమును జరిపించుటకు నేను కారణ భూతుడనైనాను. ప్రజా ప్రతినిధులు ఆ సమావేశములో ప్రజాభిప్రాయములను వెల్లడించగలరు. అవసరమైతే ప్రత్యేక కాంగ్రెసు సమావేశమును జరిపించవచ్చును.

బాలకాఠీ-బారీ (పిల్లల సమాజం) తాలూకు 200 మంది ప్రభుత్వ భవనముల వద్దకువచ్చి పండితనెహ్రూ గారికి అభివాదనము చేసిరి. కరవు ప్రాంతాలవారికి పంపించే నిమిత్తమై కొన్ని ఆహార పదార్థములను కానుకగా సమర్పించిరి. పండితనెహ్రూ గారిని ఉపన్యసింప వలసినదిగా ఆ పిల్లతండ్రులు కోరిరి. మొదట నెహ్రూగారు ఉపన్యాస మిచ్చుటకు నిరాకరించిరి. కాని తర్వాత ఆయనను ఒత్తిడిచేసి అడిగిన పిమ్మట యిలా అన్నారు. ఉపన్యాసాలు మాత్రం చెయ్యడం అదే దురభ్యాసం మాకు పట్టుపడ్డది, కాని, మీరు ఉపన్యాసాలు చెప్పడం గాని, ఉపన్యాసాలు వినడంగాని అభ్యాసం చేసుకోవద్దని నేను సలహా యిస్తున్నాను.

ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖాన్

రావల్‌పిండి జెయిలుకు మార్పు

న్యూఢిల్లీ, జూన్ 20 సరిహద్దు గాంధి అని ప్రసిద్ధివహించిన ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖానును మాంట్‌గోమరీ చెరసాలనుంచి రావల్‌పిండి సెంట్రల్ జెయిలుకు మార్చారని కాబూల్ రేడియో తెలిపింది. ఈ రేడియోవార్తలను యిచ్చుటి ఆఫ్‌గన్ రాయబారవర్గమువారు ఉల్లేఖిస్తూ సరిహద్దురాష్ట్ర మాజీమంత్రి కాబోయే అబ్దుల్లాఖాను గూడా రావల్‌పిండి జెయిలుకు మార్చారని తెలియజేశారు.

నూనె పరిశ్రమ: ఇరాన్ చర్య

(1 వ పేజీ తరువాయి)

ఆందోళనను వెల్లడించారు

పర్షియా ప్రభుత్వ నిర్ణయం

నూనె జాతీయకరణ శాసనాన్ని అమలు జరపటం కోసం పర్షియామంత్రివర్గం ఈ కింది చర్యలను తీసుకున్నది.

(1) నూనె జాతీయకరణ శాసనాన్ని అమలు జరపటానికి కావలసిన సర్వాధికారాలూ జాతీయ నూనె నిర్వహణబోర్డుకు ఇవ్వబడినవి. ఈ బోర్డు ఆమోదం లేనిదే ఆంగ్లో ఇరానియన్ కంపెనీ ఉత్తరువు లేవి చెల్లవని ప్రకటించబడినది (2) అబదాన్ ప్రాంతపు కర్మాగారాన్ని వశపరచుకోవలసినదని పర్షియన్ అధికారులకు ఆదేశించబడినది. (3) నూనె అమ్మకాలవల్ల వచ్చిన సొమ్ము యావత్తూ పర్షియా నేషనల్ బ్యాంకులోనే చెల్లించాలని నిర్దేశించబడినది (4) ఆంగ్లో ఇరానియన్ కంపెనీ ప్రచారశాఖ నేటినుంచి రద్దుచేయబడినది (5) ఆంగ్లో ఇరానియన్ కంపెనీ రద్దుఅయి, ఇరాన్ జాతీయనూనెకంపెనీ దానిస్థానం ఆక్రమించినట్లు ఉత్తరువు చేయబడినది.

అయితే అబదాన్ కర్మాగారానికి నూనె సప్లయిని బందుచేసేవరకూ పోయేదిలేదని ఉపప్రధాని హుసేన్ ఫతే ఆలీ నూచించారు

సంప్రదింపులు భగ్నమయినప్పటికీ, పర్షియనులు ఇతర ఆటంకాలు కలిగించకుండా ఉంటే, కర్మాగారం పనిని సాగించటానికే తాము నిశ్చయించామనీ, కాని వీరు అడ్డపడితే మటుకు మానివేయక తప్పదనీ కంపెనీ ప్రధాన ప్రతినిధి సెడాక్ సేడిక్కడ ప్రకటించారు.

ప్రజలకు మొసాదిక్ హెచ్చరిక

ప్రధాని మొసాదిక్ నేటిరాత్రి పర్షియన్ ప్రజలకు రేడియోద్వారా ఒక సందేశంఇస్తూ, అంతా ప్రశాంతంగాఉండి, బిక్కతతో తినుసమర్థించ వలెనని విజ్ఞప్తిచేశారు నూనె కంపెనీ ప్రతినిధులను పర్షియాఎంతో సద్భావంతో ఆహ్వానించినదనీ, అయినప్పటికీ పర్షియానూనె జాతీయకరణ శాసనాన్ని వారు పూర్తిగా తోసివేయటంవల్ల, వేరొక దారిలేక తాను ప్రత్యేకచర్యలను తీసుకోవలసి వచ్చినదని ఆయన వివరించారు

అబదాన్‌లో కల్లోలపరిస్థితులు ఏర్పడినవని ప్రచారమవుతున్నవార్తలు నిరాధారాలని లండన్‌లోని పర్షియా రాయబారి కార్యాలయం నేడు ప్రకటించినది,

మారిజన్ హెచ్చరిక

లండన్, జూన్ 20 మెహరాన్‌లోఉన్న బ్రిటిష్ నూనెకంపెనీ ప్రతినిధులు స్వదేశానికి తిరిగి రావలసినదని విదేశాంగమంత్రి మారిజన్ నేడు ఉత్తరువుచేశారు ఈసమస్యపై నేడు పార్లమెంటులో ప్రసంగిస్తూ ఆయన ఈకింది హెచ్చరికచేశారు

"పర్షియాలో శాంతిభద్రతలు కాపాడబడేటట్లూ, పరిహద్దులలోపల ఏదీ దౌర్జన్యానికి గురికాకుండా ఉండేట్లూ చూడవలసిన బాధ్యత పర్షియా ప్రభుత్వంమీద ఉన్నది బ్రిటిష్‌పౌరుల ప్రాణాలకు అపాయం ఏర్పడితే బ్రిటిష్‌ప్రభుత్వం చూస్తూ ఊరికోర్చదని నేను మళ్ళీ హెచ్చరిస్తున్నాను. సంప్రదింపులు భగ్నంకావటం పర్షియా అభివృద్ధికే హానికరం. బ్రిటిష్‌నిపుణులు లేకపోతే పర్షియానూనె పరిశ్రమ విపరీతంగా నష్టపడగలదు

నూనెతగాదాపై నిర్ణయం జరిగేలోపల మా హక్కులు భంగపడకుండా తగినచర్యలు తీసుకోవలసినదిగా అంతర్జాతీయ న్యాయస్థానాన్ని కోరబోతున్నాము"

బెదిరింపులకు భయపడి హక్కులను వదులుకొనటం, లొంగిపోవటం జరగదని ప్రభుత్వం హామీ ఇవ్వాలని కన్సర్వేటివ్ ప్రముఖుడు ఈడెన్ కోరగా, అటువంటి ప్రకటనవల్ల పరిస్థితులు విషమించగలవని మారిజన్ హెచ్చరించారు లేపు ఈ సమస్యపై చర్చ జరుగుతుంది.

బ్రిటన్ సైనిక సన్నాహాలు

కామన్సులో మారిజన్ ఈ ప్రకటన చేయటానికి ముందు బ్రిటిష్ మంత్రివర్గం ఈ సమస్యను చర్చించినది బ్రిటిష్ సామ్రాజ్యయుద్ధ శాఖాధిపతి ఫీల్డ్ మార్షల్ స్లిం ఈ సమావేశంలో పాల్గొన్నారు

పర్షియాకు దగ్గర్లో ఉన్న బ్రిటిష్ బలగాన్ని సన్నద్ధపరచబడినవి మధ్యప్రాచ్యంలో ఉన్న బ్రిటిష్ భూసైన్య వైమానికదళాలన్నిటినీ సిద్ధంగా ఉండవలసినదని హెచ్చరిక చేయబడినది పర్షియా సింధుశాఖలోని బాహ్రేన్ ద్వీపానికి జూన్ 15 వ తేదీన 1470 టన్నుల బ్రిటిష్ యుద్ధనౌక వెళ్లినట్లు బ్రిటిష్ నౌకాశాఖ నేడు ప్రకటించినది

మెహరాన్‌లో బ్రిటిష్ రాయబారికంపెనీ ఉద్యోగుల కుటుంబాలన్నీ స్వదేశాలకు వెళ్లటం మంచిదని సూచించారు ప్రతిష్టంభన ఏర్పడితే నూనె ఓడలను ఉపసంహరిస్తానని మారిజన్ నిన్న చెప్పినప్పటికీ, ఏ కాస్త పరస్కారావకాశం ఉన్నా, తట్టతగలేసి రావటానికి ఇష్టపడటం లేదని తెలుస్తున్నది

నూనెకంపెనీని పర్షియా స్వాధీనం చేసుకున్నప్పటికీ లండన్ స్టాక్‌మార్కెట్‌లో ఆ కంపెనీషేర్ల ధరల్లో తగ్గుదల కనిపించటం లేదు

ఎచిసన్ ఆందోళన

వాషింగ్టన్, జూన్ 20 ఆంగ్లో పర్షియన్ నూనె సంప్రదింపులు భగ్నంకావటంవల్ల పరిస్థితులు చాల విషమించినవనీ, దానికి అమెరికా చాల ఆందోళన పడుతున్నదనీ విదేశాంగమంత్రి ఎచిసన్ నేడిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించారు

ఆంగ్లో-ఇరానియన్ కంపెనీ ప్రతిపాదనను పర్షియా ఆమోదించి ఉంటే ఇంకా సంప్రదింపులకు అవకాశం ఉండేదనీ, పర్షియాప్రభుత్వం తమ వైఖరిని మార్చుకోగలదని ఆశిస్తున్నామనీ ఆయన తెలియజేశారు.

హైఫా నూనె కర్మాగారంలో పేచీ

హైఫా, జూన్ 20: 7 రోజుల్లో తమ కోరికలు తీర్చకపోతే సమ్మె చేస్తామని హైఫానూనె కర్మాగారపు కార్మికులు నేడు అధికారులకు హెచ్చరిక చేశారు.

నూనె ఓడల వివరాలకై కంపెనీ అధికారికి ఆదేశం

మెహరాన్, జూన్ 21 ఆంగ్లో ఇరానియన్ కంపెనీ నూనె రవాణా చేయటానికి [illegible] కర్ ఓడల వివరాలను నేటి ఉదయం 9 గంటలలోగా తెలియ జేయాలనీ, లేకపోతే ఆ కంపెనీ లైసెన్సులను రద్దు చేస్తామనీ పర్షియన్ జాతీయ నూనె కంపెనీ ఆంగ్లో ఇరానియన్ కంపెనీ డైరెక్టర్ డ్రీక్‌కు ఆదేశించినది ప్రస్తుతం 14 టాంకర్లకు పనుకు నింపబడినదనీ, ఈవేళ అదు, శుక్రవారం అరు టాంకర్లకు పనుకు నింపబడుతుందనీ తెలుస్తున్నది

పర్షియానూనె వివాదం విషమిస్తున్నదని బ్రిటిష్ ప్రభుత్వం ముందుగానే సరకును నిలవ చేసినదని లండన్ నుంచి తెలుస్తున్నది ఏడాది మే వరకూ 137 కోట్ల 10 లక్షల గాలన్లను బ్రిటన్ తెప్పించుకున్నది ఇది 1950 నెల సరి దిగుమతుల కన్నా 38% ఎక్కువ.

నూనె నౌకల ప్రయాణం

లండన్, జూన్ 20; హైఫా పోయే నౌకలపై ఈజిప్టు ఆంక్షలు విధించినప్పటికీ, బ్రిటిష్ నౌకలను యుద్ధనౌకల రక్షణతో సూయజ్ కాలువగుండా పంపాలని మాజీ బ్రిటిషు విదేశాంగమంత్రి ఆంథోని ఈడెన్ నిన్న ప్రతిపాదించారు

కామన్సు సభలో ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇలా చెప్పారు -పర్షియాలో అబదాన్‌లోను, ఇజ్రేల్‌లో హైఫాలోను ఉన్న రెండు నూనె రిఫైనరీలకు పూర్తిగా పనిలేదు అంతర్జాతీయ న్యాయశాస్త్రరీత్యా పెట్రోలియమ్ సరకులు మనకు, మిత్రదేశాలకు లభ్యం కావలసి ఉన్నది ఆ సరకులు మనకు లభ్యం అయ్యేటట్లు చేయడానికి గాను యుద్ధనౌకల సహాయంతో నూనె నౌకలను హైఫాకు పంపవలసిన సమయం రాలేదా?

"ఈజిప్టు ప్రభుత్వంతో ఈ విషయంలో రెండు సంవత్సరాలుగా రాయబారాలు జరుపుతున్నప్పటికీ ఎట్టి ఫలితము లేదు. అందువల్ల యుద్ధనౌకల తోడ్పాటుతో నూనె నౌకలను సూయజ్ కాలువగుండా హైఫాకు పంపి, మన హక్కులు రక్షించుకోవలసి ఉన్నది."

ఈ ప్రశ్నను వ్రాతమూలకంగా అందజేసినట్లయితే పరిశీలిస్తానని విదేశాంగ మంత్రి హెర్బర్టు మారిజన్ సమాధానం చెప్పారు.

పంజాబు శాసనసభాధ్యక్షుని రాజీనామా

శాసనసభను రద్దుచేసినందుకు అసమ్మతి

సిమ్లా, జూన్ 20: తూ పంజాబుఅసెంబ్లీ స్పీకరు సర్దార్ కపూర్ సింగ్ నేడు తన అధ్యక్షుపదవికి, శాసనసభ్యత్వమునకు రాజీనామా యిచ్చారు పంజాబు ఎసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ నాయకుడగు డా॥ గోపీచంద్ భార్గవగారికి స్పీకరు తన రాజీనామాలేఖ సమర్పిస్తూ ఆ లేఖను భారతీయూనియన్ అధ్యక్షునికి పంపాలని కోరాడు రిపబ్లిక్ అధ్యక్షుడు పంజాబు ఎసెంబ్లీఅధికారాలను రద్దుచేస్తూచేసిన ప్రకటనకు అసమ్మతి తెలుపడానికి తాను రాజీనామాయిస్తున్నట్లు సర్దార్ కపూర్ సింగు తెలియజేశారు రిపబ్లిక్ అధ్యక్షుడి చర్య శాసనసభపైనా, స్పీకరుపైనా అవిశ్వాసం ప్రకటించేదని ఆయనఅన్నారు 'పంజాబుఎసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వడానికి అనుమతించాలని కోరుతూ నా ద్వారా కాంగ్రెస్ అధ్యక్షులగు శ్రీ టాండన్ గారికి ఒకలేఖ వ్రాయవలసినది' అని డా॥ గోపీచందు భార్గవగారు స్పీకరును కోరారు

గవర్నరు ఉద్బోధ

సిమ్లా జూన్ 20 పంజాబు గవర్నరు శ్రీ చందూలాల్ త్రివేదీగారు నేడు సెక్రటేరియటులో వివిధశాఖల కార్యదర్శులను కలిసి కొన్ని మాట్లాడారు నూతన వ్యవస్థలో వారి బాధ్యతలను గవర్నరు వివరించి చెప్పారని తెలుస్తున్నది

పంజాబు గవర్నరు నేడు రెండు ఆర్డినెన్సులను జారీ చేశారు మొదటిది 1947 సం॥పు తూ పంజాబు విశ్వవిద్యాలయ చట్టాన్ని సవరిస్తున్నది రెండవది 1888 సం॥ పంజాబు బోర్డు చట్టాన్ని సవరిస్తున్నది

శ్రీ టాండన్‌వద్దకు రాయబారము

న్యూఢిల్లీ, జూన్ 20 పంజాబు ఎసెంబ్లీ కాంగ్రెసు పార్టీలో మెజారిటీవర్గానికి చెందిన కొందరు సభ్యులు నేడు కాంగ్రెసు మహాసభాధ్యక్షుని దర్శించి పంజాబు రాజకీయములయందలి కట్టకడపటి పరివర్తనలను వారికి తెలియజేశారు. పంజాబు మంత్రివర్గ పునర్నిర్మాణ విషయములో డా॥ భార్గవా అనుచరుల అభిప్రాయాలను తెలియజేసి ఒక మెమొరాండమును వారు కాంగ్రెసు అధ్యక్షునికి సమర్పించారని తెలుస్తున్నది. పంజాబులో రాజ్యాంగప్రతిష్టంభన త్వరలో అంతమవడానికిగాను పంజాబు ఎసెంబ్లీ కాంగ్రెస్ పార్టీనాయకునికి యిచ్చిన ఆజ్ఞలను పునర్విచారించాలనీ రాయబారవర్గంవారు కాంగ్రెసు అధ్యక్షుణ్ణి కోరినట్లు తెలుస్తున్నది.

అమెరికన్ సైనిక కేంద్రాల నిర్మాణం

వాషింగ్టన్, జూన్ 21. ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో సైనిక కేంద్రాలు నిర్మించే నిమిత్తం 656,12,62,000 డాలర్లు మంజూరు చేయవలసినదని అమెరికా రక్షణశాఖ నిన్న కాంగ్రెసును అభ్యర్థించినది.

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితి బట్టి సైనిక కేంద్రాలు నిర్మించవలసిన ఆవశ్యకత ఏర్పడినది అందువల్ల కాంగ్రెసు ఈకార్యక్రమంపై సత్వరమే చర్యలు జరపాలని రక్షణశాఖా మంత్రి జనరల్ మార్షల్ కాంగ్రెసుకు నివేదించారు

ఫిలిప్పీన్సు, జపాన్‌లవద్దకు వ్యాపించి ఉన్న మొత్తం 48 దేశాలలో 44 దేశాలలో పదాతి నౌకా విమాన సైన్యం కేంద్రాలు నిర్మింపబడతాయని తెలుస్తున్నది

ఆ కేంద్రాలలో దాదాపు నాలుగవ వంతుకు సంబంధించిన విషయాలు రహస్యంగా ఉంచుతున్నారు అవన్నీ విమాన బలానికి చెందినవి

గ్వామ్, ఒకినావాలలోను, అలాస్కాలోను కూడా సైనిక స్థావరాలు నిర్మించడం జరుగుతుంది

ప్రజాపార్టీని ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు

కిద్వాయ్‌గారి వైఖరిపైనే వీటిపరిష్కారం ఆధారపడిఉంటుంది

పాట్నా, జూన్ 18: పాట్నా కన్వెన్షన్‌లో ఏర్పడిన ప్రజాపార్టీ భవిష్యత్తు ఎట్లా వుంటుంది అని తెలుసుకోడానికి రెండు విషయాలను గట్టిగా గుర్తించాలి ఒకటి ప్రజాభిప్రాయం, రెండు డెలిగేట్ల అంచనా

ఈ పార్టీ తాలూకు బహిరంగ సమావేశాలు రెండు రోజులపాటు జరిగాయి ఈ రెండు రోజుల సభలకు జనం బాగానే వచ్చారు బాగా వచ్చారంటే కనీసం 20 వేలమంది వచ్చారని అంచనా నిజానికి ఇంతకంటే ఎక్కువమందే వచ్చివుంటారు. ఒక్క నెహ్రూ సభలకు తప్ప, మరెప్పుడూ ఇంత జనం రావడం పాట్నాలో అరుదు

ఇంకో విశేషమేమిటంటే, ఈ సభలు చాలా ప్రశాంతంగా జరిగాయి. నాయకులు మాట్లాడిన విషయాలను ప్రజలు సావధానులై విన్నారు కృపాలానీ దంపతులపట్ల మంచి గౌరవాన్ని ప్రదర్శించారు ఈ రోజుల్లో ప్రభుత్వాన్ని విమర్శించడానికి పెట్టే సభలకు జనం రావడం, వినడం కొంతమేరకు అయిపోయినా, ఈ పాట్నా కన్వెన్షన్ కాంగ్రెస్ పార్టీ లేకపోతే, మరోపార్టీ వుందన్నభావం ప్రజలలో కల్గించింది. ఇందులో అంతా ఎరుగున్న మనుష్యులు దేశం యొక్క గౌరవాన్ని, మన్ననలను పొందిన నాయకులు. అందువల్ల జనానికిఈపార్టీపట్ల ఒకసానుభూతి వున్నట్లు, ఒక ఉత్సాహం కలిగినట్లు కన్పించింది.

అయితే, కాంగ్రెసు ఆశయాలకు, ప్రజాపార్టీ ఆశయాలకు ఆస్థేడా కన్పించక పోవడం డెలిగేట్లకు కొంత నిరుత్సాహాన్ని కల్గించినది తోస్తుంది. ముఖ్యంగా శ్రీ జయప్రకాశ్ నారాయణ, పార్టీ సభ్యుడు కాకపోయినా, కొన్ని సభలకు హాజరైన పండర్పూరంలో ప్రజలు చేసిన హర్షధ్వానాలు, ప్రజాపార్టీ డెలిగేట్లు ప్రదర్శించిన అసంతృప్తి, వారి మనోభావాన్ని కొంతగా వెల్లడించాయనక తప్పదు. కాంగ్రెస్‌ను వదిలిపెడుతున్నది. తిరిగి, ఆ కాంగ్రెసు విధానానే మరో పేరుతో అనుసరించడానికి కాకాదన్న భావం ఈ కొంతమంది డెలిగేట్లలో వున్నట్లు తోస్తుంది

శ్రీ జయప్రకాశ్ ఈ పార్టీని బలపరుస్తారనడం గూడా పార్టీవారికి కొంత బలాన్ని చేకూర్చింది. బీహారులో శ్రీ జయప్రకాశ్ తిరుగులేని నాయకుడు. బీహారులో వున్నవాళ్లకుగాని ఆ విషయం బాగా తెలియదు. వచ్చిన డెలిగేట్లలో చాలామంది బీహార్ నుంచే వచ్చారు

ఇక డెలిగేట్ల విషయం; ఉత్తర ప్రదేశ్ నుంచివచ్చిన డెలిగేట్లు మామూలుగా వుంటూ వచ్చారు శ్రీ త్రిలోకీసింగ్ గాని, కిద్వాయిగాని ఏమీ మాట్లాడలేదు ఆంధ్రరాష్ట్రం నుంచి, మద్రాసునుంచి, మలబార్ నుంచి వచ్చిన డెలిగేట్లు ప్రముఖపాత్రను నిర్వహించారు. శ్రీ రంగాగారికి ఈ పార్టీలో స్థిరపెట్టుకోవడం కొంతెం కష్టంగానే వున్నదన్న వుద్దేశాన్ని బయలుదేరినా, శ్రీ ప్రకాశంగారు మాత్రం పార్టీలో ఐక్యమైపోయారు తమిళనాడునుంచి వెళ్ళిన కొద్దిమంది వాళ్లవ్వరు ఈ సభకువచ్చిన జాడ కనుపించదు

పశ్చిమ బెంగాలునుంచి ఈ కన్వెన్షన్‌కు ప్రతినిధులుగా ఇద్దరు పెద్ద నాయకులు వచ్చారు. డా॥ పి సి ఘోష్, డా॥ సురేష్ బెనర్జీ ఇద్దరు కొకలు తీరిన బ్రాయకుటజాగాంతరే ముఖాముఖి ప్రజాపార్టీ ఆశయాలు ఎప్పుడూ పెట్టుకోలేదు అందువల్ల ఆయా నాయకుడు శ్రీ అమర్ ఘోషు తన అనుయాయులతోగూడా సభనూ విడిచిపోయి నందువల్ల ఎవరికీ చీమకుట్టినట్లుగూడా లేదు.

బీహారునుంచి వచ్చిన ప్రతినిధులు 8 వందల దాకా వున్నా, చెప్పేకొలిగిన నాయకులెవ్వరూ అందులో లేరు ఒరిస్సానుంచి 50 మంది డెలిగేట్లు మాత్రం వచ్చారు అస్సాంనుంచి, పంజాబునుంచి చెరో 9 మంది వచ్చారు. బొంబాయిలో నుండివచ్చిన ప్రతినిధులు 8 మంది మాత్రమే

కిద్వాయి వ్యవహారం ఒకటి, నెహ్రూపట్ల పార్టీవిధానం ఎట్లావుంటుంది అన్నది. మరొకటి, ఈ రెండు సమస్యలు పార్టీసభ్యుల్లో చాలామందిమనస్సులకలవర పెడుతున్నాయి. పార్టీని పడపడదానికి కావలసిన డబ్బువిషయం గూడా ఒక సమస్యే అయినా కిద్వాయి బయటపడితే దానికి అంత ఇబ్బంది వుండకపోవచ్చు అనుకుంటున్నారు పోతే పార్టీ కార్యక్రమం విషయమై గూడా కొన్ని తిప్పలు ఉప్పతిల్లుతున్నట్లు కన్పిస్తున్నాయి కాంగ్రెస్ కార్యక్రమానికి, ప్రజాపార్టీ కార్యక్రమానికి అంతగా లేదా లేకపోతున్న కారణంగా ఎన్నికల్లో, ఈపార్టీ ఎంతవరకు చలామణీ కాకల్గుతుందన్న ప్రశ్న డెలిగేట్లలోను, ప్రజలలోను గూడా విన్పిస్తున్నది. ('స్టేట్స్‌మన్' పత్రికనుంచి)

ఆయారాష్ట్రాల్లో ప్రజాపార్టీ సమాచారం

నాగపూర్, జూన్ 20 నాగపూర్, చాందా, వార్ధా, బరార్ జిల్లాలలో కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ శౌర్యక్రమాన్ని అమలు జరిపించడానికి పి కే సాల్వేగారి అధ్యక్షతన 8 మంది సభ్యులతో ఒక అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు చేయబడింది.

సైనిటాల్, జూన్ 20. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెసుమీద వారి మిత్ర బృందాన్ని ఓడించడమే తమ పార్టీలక్ష్యం అంటూ ఉత్తర ప్రదేశ్ ప్రజాపార్టీ కార్యవర్గం సర్ జగదీశ్ ప్రసాద్ గారి అధ్యక్షతన సమావేశమై ఈ వేళ ఒక తీర్మానం చేసింది ఆగస్టు 7 నుంచి 14 వరకు ప్రజాపార్టీ ఉత్సవవారం జరపడానికి నిశ్చయించబడింది. జూలై 28, 29 లలో ప్రజాపార్టీ సమావేశమై ఎన్నికల కార్యక్రమం నిశ్చయిస్తుంది.

కీ॥ శే॥ రామినేని సోమేశ్వరరావు

విజయవాడ, జూన్ 18: నిన్నరాత్రి స్థానిక ప్రతిభ పిక్చర్స్ కంపెనీలో డైరెక్టర్ శ్రీ రామినేని సోమేశ్వరరావు, (45 ఏళ్లు) భోజనంచేసి రోడ్డుపై పచార్లుచేస్తూ హఠాత్తుగా కూలబడి చనిపోయారు. (స్వ. వి.)

పంచాగ్నులఆదినారాయణ శాస్త్రిగారి మృతి

సుప్రసిద్ధ ఆంధ్ర సంస్కృత పండితులు

బరంపురం, జూన్ 21. సుప్రసిద్ధ ఆంధ్ర సంస్కృతి పండితులైన పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారు, కొద్దిరోజులుగా అస్వస్థులుగా ఉంటూ, గతరాత్రి చనిపోయినారని తెలుపుటకు విచారిస్తున్నాము చనిపోవుటకిరి వయస్సు 59 సంవత్సరములు. పురప్రముఖులు లచేకులు వెంటరా, గొప్ప ఊరేగింపుతో శాస్త్రిగారి శవమును రుద్రభూమికి తీసుకొనిపోయి అంత్యక్రియలు జరిపారు

శాస్త్రిగారు 19 యేండ్లు కళ్లికోట కళాశాలలో లెక్చరర్‌గా ఉన్నారు వీరుఅమూల్య గ్రంథములెన్నో వ్రాశారు. వాటిలో ఇంకా కొన్ని అముద్రితంగానే ఉన్నవి. (స్వ వి)

శాస్త్రిగారి వయస్సు 59 సంవత్సరాలు శ్రీ శాస్త్రిగారు కళ్లికోట కళ

22—6—51 శుక్రవారం నుండి

మద్రాసు సాగర్ లో

హిందూస్తాన్ చిత్రావారి

బిజ్లీ

రేహనా, సితారా, పారి, రమేశ్‌గుప్త

మున్నగువారు పాల్గొన్న చిత్రం.

శ్రీ జూన్ 8 ఆటలు: మ. 3-15, సా. 6-15, రా. 9-30 గం. లకు.

శు. 1-14, శు. 2-8 తరగతులకు ముందుగా టిక్కెట్లు కొనుక్కోవచ్చును.

SERVING AGRICULTURISTS THROUGH CHEMISTRY

ఏ పంటైనా సరే... ఎస్. స్పెషల్

విత్యం, గోధుమ, కాగి, మొక్కజొన్న, వెరకు మరి ఏ పంటైనను సరే "ఏ సి స్పెషల్" ఎరువులు ఉపయోగించుడు "ఏ సి" స్పెషల్ ఎరువులు క్రమమైన రసాయన సమ్మిశ్రమములు ఇవి అధికాహారోత్పత్తికి అపూర్వ పరిశోధన ఫలితములు.

ఈసారి మీపంటలకి ఎరువులను ఉపయోగించి చూడుడు!

LOTUS BRAND

THE MYSORE FERTILISER COMPANY. POST BOX No.1206. MADRAS.1.

Offices: BANGALORE, KUPPAM, ERODE, METTUPALAYAM, COONOOR & OOTY

FEDERALS 582

కాలయాత్రలోని కడగండ్లు నెదిరించు నిర్మాణ నిపుణత

Stanes

టీనుకు రెడ్ లేబిల్ ప్యూర్ కాఫీ

తిరుచినాపల్లిలోని రాతికేవాలయములు

236 అ ఎత్తు

శతాబ్దముల కట్టుబడినవి

ది యునైటెడ్ కాఫీ ప్లాంటర్స్ కంపెనీ లిమిటెడ్

కోయంబుత్తూరు, దక్షిణ ఇండియా.

వేలూరు ఏజంట్లు: విశ్వం బ్రదర్సు, కమిసరియాట్, కాకినాడ ఏజంట్లు: శ్రీ కరణం హనుమంతరావు, మర్చంటు.

మా దగ్గిలకు మోసపోకండి

అసలైన శ్యాక్ బ్రాండ్

డింగ్—డాంగ్ బెల్ కొనండి

ట్రేడ్ మార్కును చూడండి.

METROPOLITAN CYCLE HOUSE, 74 BROADWAY MADRAS. BOMBAY CYCLE IMPORTING COY. 74 BROADWAY MADRAS.

మీ కడుపులోని ఆమ్లాధిక్యతను నివారించును

బి. సి. పి. డబ్ల్యు. బ్రాండ్ మిల్క్ ఆఫ్ మెగ్నీషియా

★

ఆమ్లమును సమపరచును కడుపుబ్బరం తగ్గించును తేలికైన వేదిగా వచిచేయును తీర్థక శక్తి తోడ్పడును

బెంగాల్ కెమికల్ కలకత్తా - బొంబాయి - కోయంబూర్.

ఏజంట్లు: ఎ. దేశాయ్ గొండర్ అండ్ కో., 41, బందరు వీధి, మదరాసు.

గనోక్వెల్

అన్నిసెగలకు గంటలలోగుణము

ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

(వ.నాలవ్యాధి) హస్తిని నివారణకు!! మక్కమారుడు. ఉద్యోగస్థులలో పేరొందినది. గంటలలో గుణం: "మూలాల్రి" 100 కేప్సిల్సు పెట్టె రు 10/- బోస్టేజు అర్పుడ ఉచితం విడిగా కంపనిదగ్గ లభిస్తా మెడికల్ స్టోర్సు, రాజమండ్రి

'కాంగ్రెస్‌తో ఉండి మీ ఆశయాలు సాధించుకోండి'

కార్మిక కర్షక ప్రజానీకానికి కాశీశ్వరరావుగారి హితవు

ఏలూరు ప్రెస్‌వర్కర్స్ యూనియన్ వార్షికసభ. రావుగారి ప్రసంగం

ఏలూరు, జూన్ 18: వయోజన వోటింగ్ పద్ధతిమీద యేర్పడబోయే నూతన పరిపాలనా వ్యవస్థలో కార్మిక, కర్షకులకు ప్రాధాన్యత ఉండకతీరదు. అందువల్ల కార్మిక కర్షకులందరూ కాంగ్రెసునే అంటిపెట్టుకొని కాంగ్రెస్ ద్వారానే తమ ఆశయాలను సాధించుకోవాలి" అనిఅయ్యా దేవర కాశీశ్వరరావుగారు నిన్న సాయంకాలం ఏలూరు జాతీయ ప్రెస్ వర్కర్సు యూనియన్ వార్షికోత్సవ సభలో ఉపన్యసిస్తూ హితవు చెప్పారు.

సభకు ఏలూరు పురపాలక సంఘాధ్యక్షులు శీర్ల బ్రహ్మయ్య గారధ్యక్షతవహించారు. శ్రీ డా॥ మూల్పూరు రంగయ్యగారు జండా ఉత్సవం జరిపారు. ఉదయం శ్రీ కొప్పుల సత్యనారాయణ అధ్యక్షతను విషయనిర్ణయ సభ, క్రొత్త సంవత్సరానికి ఎన్నికలూ జరిగాయి. యూనియన్ కార్యదర్శి కడారి బాపిరాజుగారు సంవత్సర నివేదిక సమర్పించారు.

అధ్యక్షుడు శీర్ల బ్రహ్మయ్యగారు యూనియన్ వారి కృషిని అభినందించారు.

